తెలుగు దినపత్రిక

# డైలీ రిపోర్ట్

DAILY REPORT




సంపుటి: 1 సంచిక: 80 పేజీలు: 4 ఎడిటర్ : బక్క రవీందర్ ప్రచురణ: హైదరాబాద్ శుక్రవారం 25 -10-2024 వెల: 5/రూ -



## కాంగ్రెసోళ్లను ప్రజలే ఉరికిచ్చి కొట్టే రోజులు దగ్గరపడ్డాయి

రుణమాఫీ, రైతు భరోసా, రైతుబీమా ఇచ్చే దాకా ప్రభుత్వంపై పోరాడతాం

చంద్రబాబుతోనే కొట్లాడినం.. ఈ చిట్టినాయుడు ఎంత?

సీఎంను చూసి భయపడం

మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా అక్కడి బంధువులకు కాంగ్రెస్ మోసాలను వివరించండి

ఆదిలాబాద్ రైతుపోరు సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఆదిలాబాద్: ప్రజలే మర్లవడి కాంగ్రెసోళ్లను ఉరికిచ్చి కొట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జోస్యం చెప్పారు. గరీబులు, రైతులు,

2లో

# ఆదాయం తగ్గింది.. మార్చి దాకా అడగొద్దు

## ఆర్థిక అంశాల పరిశీలన ఏదైనా ఆ తరువాతే..



2లో

- ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసీకి స్పష్టం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి
- కొన్నాళ్లుగా వివిధ శాఖల ఆదాయం తగ్గింది
- ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది
- ఆదాయం పెంచుకునేందుకు సహకరించండి
- ఆర్థికేతర సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపుతాం..
- డీఏలు ఇచ్చే అంశంపై ఆలోచన చేస్తాం
- 317 జీవో సమస్యలను పరిష్కరిస్తామని హామీ
- ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి భట్టి సారథ్యంలో మంత్రుల కమిటీ ఏర్పాటు
- దీపావళి తర్వాత ఉద్యోగ సంఘాలతో చర్చలు

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని.. వచ్చే మార్చి 31 వరకు ఎలాంటి ఆర్థికపరమైన ఒత్తిడులు చేయవద్దని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆర్థికేతర అంశాలను తక్షణమే పరిష్కరించేందుకు సర్కారు సిద్ధంగా ఉందని.. దీనికి సంబంధించి మంత్రులతో కమిటీ వేస్తున్నామని తెలిపారు. ఆందోళన బాట పడతామని హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జేఏసీ ప్రతినిధులతో సీఎం రేవంత్ గురువారం సమావేశమయ్యారు. సుమారు రెండున్నర గంటల పాటు జరిగిన ఈ చర్చల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి జేఏసీ నుంచి హాజరైన 36 మందికి మాట్లాడే అవకాశం కల్పించారు. వారు చెప్పిన అంశాలు, సమస్యలను విన్నారు. అనంతరం ఉద్యోగ, ఉపాధ్యాయ ప్రతినిధులను ఉద్దేశించి సీఎం రేవంత్ 15 నిమిషాల పాటు మాట్లాడారు. సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు. ప్రభుత్వం ఇవ్వాల్సిన 5 డీఏలను తక్షణమే విడుదల చేయాలని సమావేశంలో ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసీ ప్రతినిధులు డిమాండ్ చేశారు. కనీసం మూడు డీఏలను వెంటనే ఇవ్వాలని..

## ఆంధ్రప్రదేశ్‌కి రండి

అక్కడి లాజిస్టిక్ సమస్యలను ఎత్తిచూపిన

పారిశ్రామికవేత్త పాయ్ పోస్టుకు ప్రతిస్పందన

జగన్ విధ్వంసం మర్చిపోలేం.. రాలేమన్న పాయ్

బెంగళూరు: బెంగళూరులోని బహుళ జాతి కంపెనీలను (ఎంఎన్‌సీలు) ఆంధ్రప్రదేశ్‌కు రావాలని మానవ వనరులు,



2లో

## యూపీ ఉప ఎన్నికలకు కాంగ్రెస్ దూరం

తొమ్మిది స్థానాల్లోనూ పోటీ చేయనున్న ఎస్పీ

సీట్లు కాదు.. గెలుపే ముఖ్యమన్న అఖిలేశ్

న్యూఢిల్లీ: ఉత్తర్‌ప్రదేశ్ ఉప ఎన్నికల్లో తమ పార్టీ



2లో

## రూ.300 కోట్లతో 'షూఆల్స్' కర్మాగారం!

మంత్రి శ్రీధర్‌బాబుతో దక్షిణ కొరియా షూ కంపెనీ చైర్మన్



# కొత్త రైల్వేలైన్ తో అమరావతి అనుసంధానం

## కేంద్రానికి సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు .. రాష్ట్రంలోని ప్రాజెక్టులకు 3 నెల్లలో భూ సేకరణ

## రహదారుల అభివృద్ధికి ప్రత్యేక స్థానం.. వర్చువల్‌గా పాల్గొన్న సీఎం, డిప్యూటీ సీఎం



2లో

అమరావతి: అమరావతికి రైల్వేలైన్ మంజూరు చేసిన ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. అశ్వినీ వైష్ణవ్ నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఏపీ భాజపా అధ్యక్షురాలు పురంధేశ్వరి వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. కొత్త రైల్వేలైన్ ఏర్పాటుతో అమరావతి దేశంలోని ఇతర ప్రాంతాలతో అనుసంధానం కానుందన్నారు. విశాఖ రైల్వే జోన్ అంశం దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. భూసేకరణ సహా ఇతర అంశాల్లో రాష్ట్ర సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. రూ.45,300 కోట్లతో నాలుగు గ్రీన్‌ఫీల్డ్ రహదారుల నిర్మాణం జరగనుందని, 6 ప్రాజెక్టులు బిడ్డింగ్ దశలో ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. 15 ప్రాజెక్టులు నిలిచిపోయాయని, 75 ప్రాజెక్టులకు భూసేకరణ సమస్యలు, 23 ప్రాజెక్టులకు అటవీ అనుమతుల సమస్యలు ఉన్నాయన్నారు. మొత్తం 95 ప్రాజెక్టులకు వివిధ సమస్యలు ఉన్నాయని వివరించారు. రాష్ట్రంలో చేపట్టబోయే ప్రాజెక్టులన్నింటికీ 3 నెలల్లో భూసేకరణ పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. బెంగళూరు-కడప-విజయవాడ ఎక్స్‌ప్రెస్ వేకు సమస్యలు ఉన్నాయన్నారు. ఈ ప్రాజెక్టుకు 15 రోజుల్లో పర్యావరణ అనుమతులు సాధించా లన్నారు. నిర్ణీత



2లో

## కేంద్ర సంప్రదింపుల కమిటీల్లో ఎంపీలకు చోటు



న్యూఢిల్లీ/కాజీపేట రూరల్: వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖల సంప్రదింపుల కమిటీల్లో రాష్ట్రానికి చెందిన ముగ్గురు ఎంపీలకు చోటు లభించింది. టెక్స్‌టైల్స్ శాఖ కమిటీలో చామల కిరణ్‌కుమార్ రెడ్డి, స్కిల్ డెవలప్‌మెంట్ కమిటీలో మల్లు రవి, కడియం కావ్యలకు అవకాశం కల్పిస్తూ

## రూ.300 కోట్లతో 'షూఆల్స్' కర్మాగారం!

హైదరాబాద్: మెడికల్, స్మార్ట్ బూట్ల ఉత్పత్తిలో ప్రపంచంలోనే అగ్రగామిగా ఉన్న షూఆల్స్ కొరియన్ కంపెనీ తెలంగాణలో కర్మాగారం ఏర్పాటుకు ఆసక్తి వ్యక్తం చేసిందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. 750 ఎకరాలు కేటాయిస్తే రూ. 300 కోట్లతో అత్యాధునిక షూ ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పుతామని చెప్పిందన్నారు. దక్షిణ కొరియా నుంచి వచ్చిన షూఆల్స్ చైర్మన్ చెవోంగ్ లీ, ఆ సంస్థ ప్రతినిధులు గురువారం సచివాలయంలో తనను కలిసినట్లు శ్రీధర్‌బాబు తెలిపారు. 87 వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించగల గిగా ఫ్యాక్టరీ ఏర్పాటు ప్రతిపాదనను ప్రభుత్వం ముందు ఉంచారన్నారు.మెడికల్ చిప్‌తో కూడిన బూట్ల సోల్స్, జీపీఎస్ అమర్చిన బూట్లు, 10 వేల అడుగులు వేస్తే గంటకు 25 వాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసే బూట్లతోపాటు మధుమేహం, కీళ్ల నొప్పుల బాధితులకు నడకలో ఉపశమనం కలిగించే పలు రకాల ఉత్పత్తులను తాము తయారు చేస్తామని చెవోంగ్ లీ పేర్కొన్నట్లు శ్రీధర్‌బాబు వివరించారు. అలాగే 5 వేల ఎకరాలు కేటాయిస్తే ఆసియాలో ఎక్కడాలేని విధంగా స్మార్ట్ హెల్త్‌సిటీని నెలకొల్పే ప్రతిపాదనను కొరియా బృందం చేసిందన్నారు.

**రాష్ట్రంలో పెట్టుబడులకు రైన్లాండ్ ఆసక్తి**

రాష్ట్రంలో పెట్టుబడులు, వ్యాపార భాగస్వామ్యాలకు జర్మనీ దేశంలోని రైన్లాండ్ రాష్ట్రం ఆసక్తి కనబర్చిందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. రైన్లాండ్ రాష్ట్ర ఆర్థిక, రవాణా, వ్యవసాయ మంత్రి డానియేలా ష్మిట్ ఆధ్వర్యంలో ఆ రాష్ట్రానికి చెందిన ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం గురువారం సచివాలయంలో మంత్రి శ్రీధర్‌బాబుతో సమావేశమైంది. చెన్నైలోని జర్మనీ కాన్సుల్ జనరల్ మైకేలా కూష్లెర్, హైదరాబాద్ కాన్సుల్ అమితా దేశాయ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో రసాయనాలు, ఫార్మా ఉత్పత్తులు, బయో టెక్నాలజీ, వ్యాక్సిన్‌లు, ప్యాకేజింగ్, పౌల్ట్రీ, వ్యవసాయం, ఆటోమొబైల్స్, లాజిస్టిక్స్ వంటి విభాగాల్లో భాగస్వామ్యం, పెట్టుబడులు పెట్టే అవకాశాలపై ఈ సమావేశంలో చర్చించారు.

## యూపీ ఉప ఎన్నికలకు కాంగ్రెస్ దూరం

(మొదటి పేజీ తరువాయి)

తరపున అభ్యర్థులను నిలబెట్టకూడదని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. ప్రస్తుతం ఎన్నికలు జరగనున్న తొమ్మిది స్థానాలను ఇండియా కూటమిలో భాగంగా ఉన్న సమాజ్‌వాదీ పార్టీకే వదిలేయడంతో పాటు ఆ పార్టీ అభ్యర్థులకే మద్దతివ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు కాంగ్రెస్ నిర్ణయం చేసిందని ఆ రాష్ట్ర కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ అవినాష్ పాండే గురువారం తెలిపారు. నిజానికి ప్రాండే ప్రకటనకు ముందే ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఉప ఎన్నికల్లో మొత్తం తొమ్మిది స్థానాల్లో ఇండియా కూటమి అభ్యర్థులందరూ తమ పార్టీ ఎన్నికల గుర్తు 'సైకిల్'పై పోటీ చేస్తారని ప్రకటించారు. కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలు ఐక్యంగా ఉన్నాయని, భారీ విజయం కోసం భుజం భుజం కలిపి పనిచేస్తాయని, ఈ ఎన్నికల విజయంతో కొత్త అధ్యాయాన్ని లిఖిస్తామని 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. అఖిలేశ్ ప్రకటన అనంతరం కాంగ్రెస్ తన నిర్ణయాన్ని అధికారికంగా వెల్లడించింది. నిజానికి ప్రస్తుతం ఎన్నికలు జరుగనున్న 9 స్థానాలకు గానూ కాంగ్రెస్ 5 స్థానాలను ఆశించింది. దీనిపై చర్చలు కొనసాగుతుండగానే 6 స్థానాల్లో ఎస్పీ ఏకపక్షంగా అభ్యర్థులను ప్రకటించింది. మిగిలిన మూడు స్థానాల్లో ఘజియాబాద్, ఖైర్ స్థానాల్లో కాంగ్రెస్‌కు ఇచ్చేందుకు సుముఖత తెలిపింది. అయితే ఈ రెండు స్థానాల్లోనూ గెలుపు అవకాశాలు లేకపోవడం, బీజేపీకి మెరుగైన అవకాశాలు ఉండటంతో ఈ స్థానాల్లో పోటీ చేయకూడదని కాంగ్రెస్ నిర్ణయించుకుంది. తమ నిర్ణయాన్ని సమర్థించుకుంటూ'ఇండియా కూటమి 9 స్థానాల్లో పోటీ చేస్తోంది. మాకు గుర్తు ముఖ్యం కాదు..బీజేపీ దుష్పరిపాలన అంతం ముఖ్యం. శాంతి భద్రతలు ముఖ్యం'అని రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్‌రాయ్ పేర్కొన్నారు. దీనికి కౌంటర్‌గా బదులిచ్చిన బీజేపీ, 'కాంగ్రెస్ ముక్త్ భారత్'నినాదాన్ని ఎస్పీ నిజం చేస్తోందని ఎద్దేవా చేసింది.


## ఆంధ్రప్రదేశ్‌కి రండి

(మొదటి పేజీ తరువాయి)

ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ గురువారం ఆహ్వానించారు. బెంగళూరులో అపరిష్కృతంగా ఉన్న లాజిస్టిక్ సమస్యలపై ప్రముఖ కర్ణాటక పారిశ్రామికవేత్త మోహన్‌దాస పాయ్ 'ఎక్స్' ఖాతాలో చేసిన ట్వీట్‌కు లోకేశ్ ఇలా స్పందించారు. బెంగళూరులో రోడ్లు, డ్రైనేజీ, రింగ్ రోడ్డు, ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదని, ఈ విషయంలో ఎంఎన్‌సీలకు అసంతృప్తి ఉన్నదని ఆ ట్వీట్‌లో మోహన్‌దాస్ పాయ్ వ్యాఖ్యానించారు. అందుకే నగరం వెలుపలకు విస్తరించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నామని ఆయన అన్నారు. దీనిపై లోకేశ్ రీట్వీట్ చేస్తూ... ఎంఎన్‌సీలను ఏపీకి ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఏపీకి వస్తే తగిన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. దీనిపై పాయ్ స్పందిస్తూ... ఏపీలో గత ప్రభుత్వం (జగన్) అన్ని వ్యవస్థలను నాశనం చేసిందని, మళ్లీ విశ్వాసం పొందాలంటే సీఎం చంద్రబాబు చాలా ప్రయత్నాలు చేయాలన్నారు. అప్పటి విధ్వంసాన్ని మర్చిపోలేమని, ఇప్పట్లో రాలేమని తెలిపారు.



# కాంగ్రెసోళ్లను ప్రజలే ఉరికిచ్చి కొట్టే రోజులు దగ్గరపడ్డాయి



విద్యార్థులతోపాటు తనపై కేసులు పెడతానంటే ఊరుకొనేవారెవరూ లేరన్నారు. ఈ ప్రభుత్వం ఎవరినీ వదలకుండా అందరినీ మోసం చేసిందని ధ్వజమెత్తారు.ప్రభుత్వం రుణమాఫీ, రైతు భరోసా, రైతుబీమా ఇచ్చే దాకా.. కాంగ్రెస్ పార్టీకి బుద్ధి వచ్చే వరకు పోరాడదామని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రభుత్వంపై ఆదిలాబాద్ నుంచే అగ్గి అంటుకుందని.. ఈ సర్కారుపై మూడేళ్లు కొట్లాడేది ఉందని.. అందుకు పోరాట తోవ చూపారన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి జోగు రామన్న ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నిర్వహించిన రైతు పోరుబాట సభలో కేటీఆర్ పాల్గొన్నారు.

**ప్రజలు కేసులు పెడితే ఒక్క కాంగ్రెసోడైనా మిగులుతాడా?**

రుణమాఫీ కాలేదని రైతులు ప్రభుత్వ దిష్టి'మ్మలు దహనం చేస్తే పోలీసులు వారిని జైల్లో పెడుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. వంద రోజుల్లో అన్నీ చేస్తామని మాట తప్పిన వారిని జైల్లో పెట్టాలా లేక పేద ప్రజలను జైల్లో పెట్టాలా అని ప్రశ్నించారు. మహిళలు, రైతులు, నిరుద్యోగులు వరుసపెట్టి కేసులు పెడితే ఒక్క కాంగ్రెసోడైనా మిగులుతాడా అంటూ ధ్వజమెత్తారు. తమ పార్టీకి శక్తినిస్తే రైతుల పక్షాన పోరాడతామని, జైలుకు వెళ్లేందుకైనా సిద్ధమని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ అంటే.. భారత రాష్ట్ర సమితే కాకుండా భారత రైతు సమితి కూడా అని ఆయన పేర్కొన్నారు.

**అధికారులు చట్టప్రకారం నడుచుకోవాలి..**

'పోలీసులు, ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు చట్టబద్ధంగా నడుచుకోవాలి. లేదంటే మా టైమ్ వ స్తది. ఎవరైనా ఎక్కువ చేస్తే పేర్లు రాసి పెట్టుకోండి. మిత్తితో సహా చెల్లిస్తాం. పెద్ద పెద్దోళ్లను చూసినం.. చంద్రబాబుతోనే కొట్లాడినం.. ఈ చిట్టినాయుడు ఎంత? అతన్ని చూసి మనం భయపడాల్నా?'అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఆదిలాబాద్ పక్కనే ఉన్న మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న దృష్ట్యా అక్కడి బంధువులు, శ్రేయోభిలాషులకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో చేసిన మోసాల గురించి వివరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మన పత్తికి సైతం గుజరాత్ ధర ఇవ్వాల్సిందే..

కాంగ్రెస్ కంటే బీజేపీ నేతలు మరింత ప్ర మాదకారులని కేటీఆర్ పేర్కొన్నారు. ఆదిలాబా ద్ ఎమ్మెల్యే, ఎంపీ బీజేపీ నేతలేనని వివరించా రు. 'గుజరాత్‌లో పత్తి క్వింటాల్‌కు రూ. 8,800 ఇ స్తున్నారు. అక్కడికన్నా తెలంగాణలో పత్తి నాణ్య మైనదని పరిశ్రమ వర్గాల వారే నేను మంత్రిగా ఉన్నప్పుడు చెప్పారు. అందుకే గుజరాత్‌లో ఇచ్చినట్టే పత్తికి ఇక్కడ కూడా ధర ఇవ్వాలని బీజేపీపై కొట్లాడాలి'అని బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీజేపీ రెండు దొందూ దొందేనన్నారు. పీఎం మోదీ ఖాతాలో రూ. 15 లక్షలు వేస్తామని మోసగిస్తే.. రేవంత్‌రెడ్డి రూ. 15 వేలు రైతుల ఖాతాల్లో వేస్తానని వేయలేదని విమర్శించారు. ఈ సభలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, పాడి కౌసిక్‌రెడ్డి, అనిల్ జాదవ్, సంజయ్, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, దుర్గం చిన్నయ్య, జెడ్పీ మాజీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, లోలం శ్యామ్‌సుందర్ పాల్గొన్నారు.

# మన్యంలో మంచుతెరలు

పాడేరు:మన్యంలో రెండు రోజుల నుంచి వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. ముందస్తు చలిగాలుల వ్యాప్తితో మన్యం వాసులు ఉదయం, సాయంత్రం చలిబారిన పడుతున్నారు. గత ఏడాది మాదిరిగానే ఈసారి కూడా శీతాకాలం రాకముందే మన్యంలో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడుతున్నాయి. చింతపల్లి వ్యవసాయ పరిశోధన స్థానంలో బుధవారం 16.5 డిగ్రీలు, గురువారం 17 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రెండు రోజులుగా పాడేరు మండలం మినుములూరు కేంద్ర కాఫీ బోర్డులో 18 డిగ్రీలు, అరకులోయ కాఫీ బోర్డులో 18.7 డిగ్రీల చొప్పున కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

**దట్టంగా పొగమంచు**

ఏజెన్సీలోని అన్ని ప్రాంతాల్లోనూ పొగమంచు దట్టంగా కురుస్తోంది. వేకువజామున ఉదయం 8 గంటల వరకు మంచు తెరలు వీడటం లేదు. పొగమంచు తీవ్రతతో వాహన చోదకులు పగటిపూట కూడా హెడ్‌లైట్లు ఆన్ చేసుకుని వాహనాలు నడుపుతున్నారు.

## ఆదాయం తగ్గింది.. మార్చి దాకా అడగొద్దు

(మొదటి పేజీ తరువాయి)

26న జరిగే మంత్రివర్గ సమావేశంలో డీఏలపై ప్రకటన చేయాలని కోరారు. దీనిపై సీఎం రేవంత్ స్పందిస్తూ.. సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని, ఏమాత్రం వీలైనా ఎంతో కొంత న్యాయం చేసేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు. పెండింగ్ బిల్లులు, నగదు రహిత ఆరోగ్య కార్డుల జారీ అంశాన్ని సీరియస్‌గా పరిశీలిస్తున్నామని తెలిపారు. డీఏల విషయంలో ప్రభుత్వానికి ఒకట్రెండు రోజులు సమయం ఇవ్వాలని కోరారు.

**317 జీవో సమస్యలను పరిష్కరిస్తాం..**

స్థానిక జిల్లాలకు ఉద్యోగుల బదిలీ కోసం తీసుకొచ్చిన 317 జీవోతో ఏర్పడ్డ సమస్యలను పరిష్కారిస్తామని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సీఎం రేవంత్ భరోసా ఇచ్చారు. ఈ అంశంపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘం ఇచ్చిన సీల్డ్ కవర్ నివేదికను శుక్రవారం ఉద్యోగ ప్రతినిధుల ముందే తెరుస్తామని చెప్పారు. అందులోని అంశాలను పరిశీలించి, తగిన సలహాలు ఇస్తే.. సమస్యలన్నీ పరిష్కారం అయ్యే దిశగా కేబినెట్‌లో నిర్ణయం తీసుకుంటామన్నారు.

**భట్టి నేతృత్వంలో మంత్రుల కమిటీ..**

ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో.. మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబులతో కమిటీ వేస్తున్నట్టు సీఎం రేవంత్ వెల్లడించారు. దీపావళి పండుగ తర్వాత ఈ కమిటీ సంఘాల నేతలతో సంప్రదింపులు జరుపుతుందని.. ఈ క్రమంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వానికి సూచనలు చేస్తుందని తెలిపారు. సమావేశంలో జేఏసీ అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు, అదనపు కార్యదర్శి జనరల్ పింగిలి శ్రీపాల్‌రెడ్డి, కో%-%చైర్మన్ చావా రవితోపాటు పలు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కేంద్ర సంప్రదింపుల కమిటీల్లో ఎంపీలకు చోటు

(మొదటి పేజీ తరువాయి)


ఆయా మంత్రిత్వ శాఖలు గురువారం ఉత్తర్వులు జారీ చేశాయి. కేంద్ర టెక్స్‌టైల్ మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీకి చైర్మన్‌గా ఆ శాఖ మంత్రి గిరిరాజు సింగ్ వ్యవహరించనుండగా, సభ్యునిగా చామలకు అవకాశం దక్కింది. ఈ కమిటీలో సహాయ మంత్రి పవిత్రతో పాటు ఎనిమిది మంది లోక్‌సభ, నలుగురు రాజ్యసభ, ఇద్దరు ఎక్స్ అఫీషియో సభ్యులు కలిపి.. మొత్తం 14 మంది సభ్యులుగా ఉన్నారు. కేంద్ర స్కిల్ డెవలప్‌మెంట్, ఎంటర్‌ప్రెన్యూర్ సంప్రదింపుల కమిటీలో ఎంపీలు మల్లు రవి, వరంగల్ ఎంపీ డాక్టర్ కడి యం కావ్యలకు చోటు దక్కింది. కమిటీకి కేంద్ర స్కిల్ డెవలప్ మెంట్ శాఖ మంత్రి జయంత్ చౌదరి చైర్మన్‌గా బాధ్యతలు నిర్వహించనున్నారు. లోక్‌సభ, రాజ్యసభల నుంచి ఏడుగురు చొప్పున 14 మంది, ఇద్దరు ఎక్స్ అఫీషియో సభ్యులతో కలిపి 16 మంది సభ్యులతో ఈ కమిటీ పని చేయనున్నట్లు ఆయా మంత్రిత్వ శాఖలు వెల్లడించాయి. సికింద్రాబాద్ రైల్ నిలయంలో గురువారం దక్షిణ మ్యధ్య రైల్వే జనరల్ మేనేజర్ ఎ.కె.జైన్‌తో తెలంగాణ, కర్ణాటక ఎంపీల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ కోసం తన వంతు ప్రయత్నం చేస్తానని పేర్కొన్నారు.


## కొత్త రైల్వేలైన్ తో అమరావతి అనుసంధానం

(మొదటి పేజీ తరువాయి)

కాలవ్యవధిలో పనులు పూర్తి చేయాలని ఆదేశించినట్లు చెప్పారు. దాదాపు రూ.18 వేల కోట్లతో పనులన్నీ పూర్తి చేయనున్నట్లు చెప్పారు. రెండున్నరేళ్లలో రూ.50 వేల కోట్లతో పనులు పూర్తి చేయాల్సి ఉందన్నారు. హైదరాబాద్ నుంచి మచిలీపట్నానికి గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వే నిర్మాణం జరగ నుందన్నారు. ఎకో గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా ఏపీ మారనుందని తెలిపారు. ఆక్వా, హార్టికల్చర్ ఎగుమతులకు అవకాశాలు ఉన్నాయని చంద్రబాబు వివరించారు. ఆంధ్రప్రదేశ్‌కు చరిత్రాత్మక రోజు అని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు అభివర్ణించారు. ఎన్డీయే ప్రభుత్వంపై ప్రజలకు పూర్తి నమ్మకం ఉందన్నారు. రాజధాని నుంచి ఏ ప్రాంతానికైనా అనుసంధానం చాలా కీలకమన్నారు. పది రోజుల స్వల్ప వ్యవధిలోనే కొత్త రైల్వే లైన్ ప్రతిపాదనలు కేబినెట్ ముందుకు తెచ్చారని చెప్పారు. మల్టీ మోడల్ లాజిస్టిక్ హబ్‌గా పరిటాల మారనుందని కేంద్ర రైల్వేశాఖమంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. పరిటాల వద్ద మల్టీ మోడల్ కార్గో టెర్మినల్ వస్తుందని వెల్లడించారు. ఏపీలో 73 రైల్వే స్టేషన్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. 160కి.మీ వేగంతో వెళ్లేలా సెమీ హైస్పీడ్ రైల్వేలైన్ల నిర్మాణం. మొత్తం మూడు కారిడార్లను అప్‌గ్రేడ్ చేస్తున్నాం. అమరావతి-హైదరాబాద్, అమరావతి- చెన్నై కారిడార్ల అభివృద్ధి. అమరావతి బెంగళూరు కారిడార్ అప్‌గ్రేడ్ చేస్తున్నాం. రైల్వే లైన్ ద్వారా అమరావతికి ప్రత్యక్ష అనుసంధానం ఉంటుంది. పరిశ్రమల స్థాపన, ప్రజా రవాణాకు మెరుగైన వ్యవస్థలా ఉంటుంది. బహుళ ట్రాకింగ్ సులభతరంతో పాటు రద్దీని తగ్గిస్తుందని కేంద్ర మంత్రి వివరించారు. అలాగే రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి కేంద్ర రూ.252.42 కోట్లు మంజూరు చేసింది. శ్రీకాకుళం జిల్లా రణస్థలం వద్ద ఆరువరుసల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం చేపట్టనున్నారు. ఈ కారిడార్ నిర్మాణానికి కేంద్రం నిధులు మంజూరు చేసిందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ 'ఎక్స్'లో పోస్టు చేశారు.





# ఉద్యమాల పురిటిగడ్డ కొమరం భీమ్ స్ఫూర్తితో ముందుకు పోతాం

**ఉద్యమానికి జోగు రామన్న చేపట్టిన పోరుబాటనే ఇక ఉద్యమ బాటగా ముందుకు పోతాం... నేను మంత్రిగా ఉన్నప్పుడు ఆదిలాబాద్ పత్తి జబర్దస్త్ గా ఉండేదని చెప్పేవారు.**

**మోసపూరిత హామీలపై రాష్ట్రంలో ఉన్న మహిళలందరూ తులం బంగారం, తో పాటు ప్రతి మహిళకు 2500 అబద్ధం అనే దానిపై కేసు పెడితే సీఎం రేవంత్ రెడ్డి ఎక్కడుంటాడు...**

**సీఎం చంద్రబాబు నాయుడు. వైయస్ రాజశేఖర్ రెడ్డి వంటి మహా వ్యక్తులను ఎదుర్కొన్న చిట్టి నాయుడు పని పట్టడం లైట్... రైతులకు బోనస్ అని చెప్పి బోకస్ మాటలు పలికాడు..**

**ఆదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో :** ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగానికి సైతం వెనకాడని కెసిఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీ రామరక్షా అని బీ.ఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏ ఒక్క వర్గానికి కూడా న్యాయం చేయకుండా అసమర్ధ పాలన కొనసాగిస్తున్నారని దుయ్యబట్టారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా కోసం అన్నదాతలకు అండగా తలపెట్టిన పోరుబాట కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని రాం లీలా మైదానంలో నిర్వహించిన పోరుబాట సభలో రాష్ట్ర ప్రభుత్వ విధానాలను నేతలు తీవ్రంగా ఖండించారు. ముందుగా సభకు హాజరైన కేటీఆర్ కు పార్టీ శ్రేణులు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా నీరజనాలు అందుకున్న ఆయనకు ఘన స్వాగతాలు లభించాయి. వేదికపైకి వచ్చిన తర్వాత నేతలు శాలువలు, పూలమాలలు, జ్ఞాపికలతో సత్కరించి అభిమానాన్ని చాటారు. అనంతరం పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి జోగురామన్న తన ప్రసంగంతో శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు. ప్రభుత్వ విధానాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన ఆయన... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్ధ పాలన పట్ల స్థానికంగా మాట్లాడే బాషలో సేటైర్లు వేసి ఆకట్టుకున్నారు. ఎన్ని కేసులు పెట్టినా తగ్గేదేలేదంటూ స్పష్టం చేశారు. రైతాంగానికి, సామాన్య ప్రజానికానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అండగా ఉంటామని స్పష్టం చేయడంతో సభికుల నుండి హర్ష ధ్వానాలు వినిపించాయి. అనంతరం కేటీఆర్ ప్రసంగించి ప్రభుత్వ విధానాలను ఎండగట్టారు. ఈ మేరకు బీ.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ..... రాష్ట్రంలో అడుగడుగునా అశాంతి, అభద్రత నెలకొందని, డిచ్ పల్లిలో పొలిసు కుటుంబీకులు ధర్నాలు చేయడం పరిస్థితికి అద్దం పడుతుందన్నారు. ప్రజల కోసం ప్రశ్నిస్తున్న తమపై కేసులు పెడుతున్నారన్న ఆయన... ఎన్ని రోజులు జైల్లో ఉండడానికైనా సిద్ధమని స్పష్టం చేశారు. అధికారులు, పొలిసు యంత్రాంగం న్యాయం కోసం పని చేయాలనీ, అధికారం ఎవరికీ శాశ్వతం కాదన్నారు. మితిమీరి ప్రవర్తించిన వారికి తాము అధికారంలోకి వచ్చాక మిత్తితో సహా చెల్లిస్తామని స్పష్టం చేశారు. పేదలకు నష్టం చేస్తున్న ప్రభుత్వ వైఖరిపై ప్రశ్నిస్తే కేసులు పెట్టడం, పేదలని కూడా చూడకుండా కేసుల పేరిట బెదిరించడం ఎంతమేరకు సమంజసమని ప్రశ్నించారు. ఉద్యమాలు పురిటిగడ్డ లాంటి ఆదిలాబాద్ లో పోరుబాట కు శ్రీకారం పడిందని, ఇదే బాటలో నడుస్తూ రైతుల పక్షాన పోరాడతామని పేర్కొన్నారు. ముక్రా గ్రామస్తులు ప్రభుత్వం ఇచ్చిన హామీలపై రాహుల్ గాంధీ కి పోస్టు కార్డులను పంపి ప్రశ్నించారని, పోస్ట్ కార్డు ఉద్యమాన్ని గ్రామగ్రామాన చేపట్టాలని పిలుపునిచ్చారు. తెలంగన ఉద్యమ సమయంలో భోరజ్ చెక్ పోస్ట్ వద్ద నిర్వహించిన ధర్నా రోజులను గుర్తుకు తెచ్చిన కేటీఆర్.... ప్రస్తుతం అదే స్ఫూర్తితో అసమర్ధ ప్రభుత్వంపై పోరాడతామని తెలపడంతో సభికులు చప్పట్లతో మారుమోగించారు. అదాని వంటి కార్పోరేట్లకు ప్రభుత్వ ఆస్తులను ధారాదత్తం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, కెసిఆర్ ఉంటె వారి ఆటలు సాగేవి కాదన్నారు. ఆదిలాబాద్ లో పండించే పత్తికి గుజరాత్ కంటే తక్కువ ధర చెల్లించడం భావ్యం కాదని, పత్తి ధరపై ఇక్కడి బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేలను ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. భారత రాష్ట్ర సమితి... భారత రైతు సమితిగా పోరాటాలు చేస్తుందని, రైతులెవరూ అధైర్య పడే అవసరం లేదని భరోసా కల్పించారు. సభకు పెద్ద ఎత్తున హాజరైన రైతులు, ప్రజలను చూసి జిల్లా నాయకత్వం పనితీరు పట్ల ప్రశంసలు కురిపించారు. ప్రభుత్వ విధానాలపై పోరాటానికి జిల్లా తోవ చూపిందని, అదే బాటలో నడుస్తామని పునరుద్ఘాటించారు.సమావేశంలో ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, అనిల్ జాదవ్, కోవ లక్ష్మి, సంజయ్, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, దుర్గం చిన్నయ్య, మాజీ జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్ లతో పట్టణ అధ్యక్షులు అజయ్, మైనార్టీ నాయకులు సజీతోద్దీన్, యూనిస్ అక్బాని, మహిళా నాయకులు చారులత, స్వరూప రాణి బుడగం మమత, ప్రేమల,పాటు ఉమ్మడి జిల్లా నేతలు, పలువురు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల అభివృద్దే, "రజక విద్యా సేవా సంక్షేమ సంఘం " లక్ష్యం....

**రజక విద్యా సేవా సంక్షేమ సంఘ ఆంధ్ర,తెలంగాణ రాష్టాల అధ్యక్షుడు దేవలూటి శంకర్.....**



**సంగారెడ్డి ,అక్టోబర్24(డైలీ రిపోర్ట్):** ఆంధ్రప్రదేశ్,తెలంగాణ,లో గత కొన్నేళ్లు గా ఉపాధ్యాయులు నిరుపేద కుటుంబాలు అభివృద్ధి చెందాలంటే కేవలం విద్య వల్లనే అది సాధ్యం అవుతుందని గమనించి రజక వృత్తిదారుల వారి కుటుంబాలకు చెందిన పేద విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు కల్పించి అభివృద్ధి చెందే దిశ వారికీ ప్రోత్సహక బహుమతులను అందిస్తున్నది తెలిపారు.లి తెలంగాణ %ఽ% ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల లో గత ఉన్నత విద్య అవకాశాలు కల్పించి అభివృద్ధి చెందే దిశగా వారికి ప్రోత్సాహక బహుమతులు అందింస్తున్నామని కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి లో ప్రతిభ %ళి%మెరిట్%ఠి% ఆధార%శీ%గా మంచి మార్కులు సాధిస్తున్న రజక, పేద, తల్లి లేదా తండ్రి లేని విద్యార్థుల అండ్ తెలంగాణ రాష్ట్రాలలో పేద విద్యార్థులకు అట్టడుగునా రజక కుటుంబాల విద్యార్థిని విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం, వారి అభ్యున్నతి కోసం పాటుపడే విధంగా తల్లిదండ్రులు లేని వారి విద్యోన్నతి కోసం మరియు సంక్షేమం కోసం, తదితర విద్యా సేవాకార్యక్రమాలు చేస్తున్నట్లు వారి సహాయ సహకారాలను సహృదయంతో అందించాలని దేవలూటి శంకర్ తెలిపారు.వివిద డిపార్ట్మెంట్స్ ఉద్యోగస్తులు , ఉపాధ్యాయుల, పెన్షనర్స్ ఆధ్వర్యంలో రజక విద్యా సేవా సంక్షేమ సంఘం తరుపున అనేక సేవా కార్యక్రమాలు చేయబోతునట్లు ప్రతి ఒక్కరూ వారి సహాయ సహకారాలను అందించాలని దేవలూటి శంకర్ తెలిపారు. అందిస్తున్నామని ఇక నుండి కూడా తమ సేవలను రెండు తెలుగు రాష్టాలలో విస్తరి%శీ%పస్తామని ఉమ్మడి తెలుగు రాష్టాల అధ్యక్షులు దేవలూటి శంకర్ ఒక ప్రకటన తెలిపారు. రజకులు అనేక ప్రాంతా లలో, జిల్లాలలో, వెనుకబడి ఉన్నారని తల్లిదండ్రులు లేని పిల్లలు పేదరికం కారణంగా ఉన్నత విద్యలు చదవలేకపోతున్నారని ఆవేదన వ్యక్త%శీ% చేసారు.అటువంటి విద్యార్థుల కీ మా సంస్థ చేయూతని అందిస్తుందని పూర్తి సమాచారం కోసం 8096646072,6304330529 నెంబర్ల ను సంప్రదించాలన్నారు.



## అభివృద్ధిని అడ్డుకోవద్దు : సబితా ఇంద్రారెడ్డి

**చెరువు కట్ట పైన జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన**

**మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**


మహేశ్వరం అక్టోబర్ 24:(డైలీ రిపోర్ట్):మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధి రావిర్యాల పెద్ద చెరువు కట్ట పైన జరుగుతున్న అభివృద్ధి పనులను మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాం లోని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మంజూరు చేసినటువంటి నిధుల్లో భాగంగా అన్ని చెరువులను సుందరీ కరణ నిధులు మంజూరు చేయడం జరిగిందని అట్టి నిధులను అడ్డుకోవడం వల్ల నేడు అన్ని పనులు కూడా నిరంతరాయంగా మిగిలిపోయాయని అంతేకాకుండా నియోజకవర్గ అభివృద్ధి కోసం మంజూరైన నిధులు కూడా అడ్డుకోవడం వల్ల నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోని మౌలిక సదుపాయాలు దృష్టిలో పెట్టుకొని ఆనాటి ముఖ్యమంత్రి మంజూరు చేస్తే ఈనాడు ముఖ్య మంత్రి అన్నీ కూడా ఆ నిధులు అడ్డుకోవడం జరిగిందని దయచేసి ఇప్పుడైనా ఆనాడు మంజూరైన నిధులు తక్షణమే మంజూరు చేయాలని, అభివృద్ధిని అడ్డుకోవద్దని కాంగ్రెస్ ప్రభుత్వానికి, రేవంత్ సర్కార్ని హెచ్చరించారు. తుక్కుగూడ మున్సిపాలిటీలో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపల్ అధ్యక్షుడు జిల్లల లక్ష్మయ్య, యూత్ అధ్యక్షుడు సామెల్ రాజు, కౌన్సిలర్ రవి నాయక్, బంటు రమేష్, చంద్రశేఖర్ రెడ్డి నాయకులు ప్రజాప్రతినిధులు మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.



## హలో మాదిగ ఛలో తుక్కుగూడా

**ఈ నెల 29 న తుక్కుగూడ జరిగె ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాదిగ ధర్మ యుద్ధ మహాసభ విజయవంతం చేయండి**

**౨పెంట నోళ్ళ నరసింహ మాదిగ ..MRPS రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు**



చేవెళ్ల అక్టోబర్ 24:(డైలీ రిపోర్ట్): చేవెళ్ల మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఊరెంట ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో చేవెళ్ల నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటన్నోల నరసింహ మాదిగ అలాగే ఎంఎస్పి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కేసారం శంకరరావు మాదిగ హాజరై మాట్లాడుతూ ఈనెల 29న మాదిగల మహాసభ తుక్కుగూడలో జరుగుతున్న సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎస్సీ రిజర్వేషన్ల ప్రక్రియ పై తెలంగాణ ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుపై ప్రభుత్వంపై మరో పోరాటానికి సిద్ధం కావాలని ప్రభుత్వం మెడలు వంచి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు చేయించడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు ఇందులో భాగంగా మాదిగ మరియు ఉపకులాల విద్యార్థి నిరుద్యోగులు యువకులు తప్పనిసరిగా హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కడిగల్ల ప్రవీణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు, ఎమ్మార్పీఎస్ షాబాద్ మండల ఇన్చార్జ్ చేవెళ్ల మల్లికార్జున్ మాదిగ, మొయిన మండల ఇన్చార్జ్ కొండిగారి మహేందర్ మాదిగ, శంకర్ పల్లి మండల అధ్యక్షులు బండ్ల గూడెం శ్రీనివాస్ మాదిగ,సత్యానందం, బాల్ లింగం, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.



## సీఐ శ్రీనివాస్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎంపీటీసీ బిసోళ్ళ అశోక్ కుమార్

శంకర్‌పల్లి: అక్టోబర్ 24: (డైలీ రిపోర్ట్): శంకర్‌పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ ను గురువారం మాజీ ఎంపీటీసీ బిసోల్ల అశోక్ కుమార్ పోలీస్ స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం సీఐను మాజీ ఎంపీటీసీ శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. సీఐను కలిసిన వారిలో మాజీ వార్డు సభ్యుడు మధు, డీలర్ ప్రసాద్, పూర్ణచందర్ ఉన్నారు.

4 డైలీ రిపోర్ట్ శుక్రవారం 25-10-2024








# ఇచ్చోడ పోలీస్ స్టేషన్ లో.. ఓపెన్ హౌస్

- విద్యార్థులు చక్కగా చదువుకోవాలి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి
- ఈ రోజులలో విద్యార్థులకు ఉన్నత విద్య అన్ని రకాలుగా అందుబాటులోనే
- ఒకనాడు మేము అరకొర వసతులతో విద్యాభ్యాసం నేడు పోలీసు అధికారులుగా
- పట్టుదలతో చదివితే ప్రతిదీ సాధ్యమే
- ఓటమి గెలుపుకు మొదటి మెట్టు
- మొదటగా క్రమశిక్షణను అలవర్చుకోవాలి
- పెద్దలపట్ల గౌరవ మర్యాదలు పాటించాలి
- మీ లక్ష్యం గురి తప్పని తూటాలా ఉండాలి
- చదువే జీవిత పరమార్థం కాదు
- ఉత్తమ పౌరులుగా నడుచుకోవాలి అనిపించుకోవాలి
- విద్యార్థులకు పోలీసు విధులు చట్టాలపై అవగాహన
- ఇచ్చోడ సిఐ భీమేష్, సబ్ ఇన్స్పెక్టర్ తిరుపతి





**ఆదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో :** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో మంగళవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా అన్ని పాఠశాల విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా విద్యార్థులకు పోలీస్ ఓపెన్ హౌస్ గూర్చిన అవగాహన కల్పించారు. ఈ క్రమంలో విద్యార్థులకు పోలీస్ విధులు ఆయుధాల వాడకం ఫిర్యాదుల విభాగం చట్టాలపై అవగాహన ఫ్రెండ్లీ పోలీసింగ్ పలు విషయాలను గూర్చి విద్యార్థులకు తెలియజెప్పారు. ఈ సందర్భంగా సిఐ భీమేష్ ఎస్సై తిరుపతి మాట్లాడుతూ విద్యార్థులుచక్కగా చదువుకోవాలి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పేర్కొన్నారు. అలాగే ఒకప్పుడు చదువుకోవడానికి పూర్తిస్థాయిలో చదువు చెప్పేవారు అరకొర సౌకర్యాల మధ్యన చదువుకొని ఈరోజు మేము పోలీస్ అధికారులుగా ప్రజలకు సేవ చేస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా నేడు విద్యార్థులుగా మీకు అన్ని సకల సౌకర్యాలు ఉన్నత విద్య అందుబాటులోనే ఉన్నదని వాటన్నిటిని ఒడిసి పట్టుకొని పట్టుదలతో చదివితే మీరు అనుకున్న ప్రతి లక్ష్యం వైపు ముందడుగు వేయవచ్చని చెప్పారు. ముఖ్యంగా చదివే జీవిత పరమార్థం కాదని నైతిక విలువలు సంస్కారం క్రమశిక్షణ సమాజం పెద్దలపట్ల గౌరవ భావంతో మెలిగినప్పుడే చదువుకు జీవితానికి మంచి లక్షణాలు గల పౌరులుగా నడుచుకున్నప్పుడు నలుగురిలో మెప్పు పొందుతారని జీవితంలో ఏదైనా సాధించగలరని తెలియజేశారు. అలాగే ఆయుధ తూటా గురి చెడుపై ఏ విధంగా ఉంటుందో విద్యార్థులుగా మీరు మీ లక్ష్యం గురి తప్పని తూటాలా ఉండాలని అప్పుడే భవిష్యత్తులో మీరు అనుకున్న లక్ష్యాలను చేరి ఉన్నత స్థానంలో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు, యువకులు పెద్దలు, ఏ ఎస్ ఐ లు, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు





## దౌల్తాబాద్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

### పదవ తరగతి లో శత శాతం ఫలితాలు సాధించాలి.

**హత్నూర,అక్టోబర్ 24(డైలీ రిపోర్ట్):** దౌల్తాబాద్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ నెల్లూరు క్రాంతి గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. ఈ ఏడాది పదవ తరగతి ఉత్తమ ఫలితాలు సాధన కోసం ఇప్పటి నుండి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని విద్యార్థులను ప్రతిభా ఆధారంగా గ్రూపులుగా విభజించి వారి సామర్థ్యాల పెంపొందించడం కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉన్న సమస్యలను ఉపాధ్యాయులు, విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉపాధ్యాయుని ఉదారత

**ఆదిలాబాద్ జిల్లా డైలీ రిపోర్ట్ బ్యూరో :** గత సెప్టెంబర్ మాసంలో ప్రాథమిక పాఠశాల దన్నూర్ బి లో పదమూడు సంవత్సరాలు ఉపాధ్యాయునిగా పనిచేసిన సురేష్ వైద్య తన ఉదారతను చాటుకున్నారు. గత 13 సంవత్సరాలుగా దన్నూర్ బి గ్రామంలో విద్యార్థుల తల్లిదండ్రులతో, గ్రామస్తులతో, విద్యార్థిని, విద్యార్థులతో మమేకమై వారితో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుని పాఠశాల కు ఇరువై వేల రూపాయల విలువైన ప్రింటర్ ను తన స్వంత డబ్బులతో కొనుగోలు చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావుల శంకర్ కు అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ పాఠశాల లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్నందున పరీక్షల సమయంలో జీరాక్స్ లు తీసుకొనుటకు, విద్యార్థులు చేసిన కృత్యాలను ప్రింట్ తీయుటకు అవసరముందని బావించి ఈ ప్రింటర్ అందజేశారు .పాఠశాలలో ఇన్ని సంవత్సరాలు పని చేయుటకు సహకరించిన గ్రామ అభివృద్ధి కమిటీకి, గ్రామస్తులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావుల శంకర్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు చోప్డె, రిటైర్డ్ ఉపాధ్యాయులు రామేశ్వర్ రెడ్డి, సదాశివ రెడ్డి,వి.డి.సి చైర్మన్ ఇంద్రారెడ్డి, డాక్టర్ గంగారాం,బెత్తని అడెల్లు, రాజేశ్వర్ రెడ్డి , పాఠశాల సిబ్బంది ప్రశాంత్ కుమార్,సవిత, స్వప్న, సారిక తదితరులున్నారు



# బాధితురాలికి న్యాయం చేయాలి

## బీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖండవల్లి లోవరాజు



**పిఠాపురం, అక్టోబర్ 24 (డైలీ రిపోర్ట్) :** కరప మండలం పెనుగుదురు గ్రామంలో జనసేన పార్టీ కోసం అహర్నిశలు శ్రమించి పనిచేసిన దళిత కుటుంబం నేడు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ ఆత్మహయత్నం చేసుకుంటే కనీసం రూరల్ ఎమ్మెల్యే బాదితరాలిని పరామర్శించకపోవడం దారుణమని బిఎస్పీ కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖండవల్లి లోవరాజు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం జిజిహెచ్ లో చికిత్స పొందుతున్న అసిస్టెంట్ ను బిఎస్పీ నాయకులు పరామర్శించి ఆత్మ హత్యయత్నానికి పురిగొల్పిన పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు మాతా సుబ్రహ్మణ్యం, ఖండవల్లి లోవరాజులు మీడియాతో మాట్లాడుతూ కరప మండలం పెనుగుదురు గ్రామంలో సుమారు పది సంవత్సరాలనుండి ఉపాధి హామీ పథకం క్షేత్ర స్థాయి సహాయరాలిగా పని చేస్తున్న పులపకూర సునీత ప్రస్తుతం జనసేన పార్టీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎప్పుడు లేని విధంగా రాజకీయ ఒత్తిల్లు అధికంగా రావడం, ప్రతీ నెల మామూల్లు ఇవ్వాలని లేని పక్షంలో ఉద్యోగం నుండి తీయించి వేస్తామని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు బండారు మురళీ, నానీ అనే వ్యక్తులు బెదిరించడంతో దిక్కుతోచని స్థితిలో పురుగులు మందు సేవించి ఆత్మహత్యయత్నానికి పాల్పడిందని తెలిపారు. బాధితరాలికి న్యాయం జరిగే వరకు బహుజన సమాజ్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఇంత జరిగినా రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ స్పందించకపోవడం చాలా బాధాకరం అన్నారు. కారకులు పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని లేని పక్షంలో దళితులు ఐక్యమత్యంగా పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కరప మండలం అంబేద్కర్ యువజన సంఘం సెక్రటరీ ప్రత్తిపాటి బుల్లిరాజు, జిల్లా ఇన్ చార్జ్ పంతాడి కిరణ్, రాయి శ్రీనువాస్, ముఖే వీరబాబు, మచ్చ సుబ్బారావు తదితరులు ఉన్నారు.

# రూ: 4 కోట్లతో ప్రభుత్వ ఆసుపత్రిలో వసతుల కల్పన....

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి .. ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి





ఏలూరు, అక్టోబర్ 24:(డైలీ రిపోర్ట్ ): ఏలూరు పార్లమెంట్ పరిధి లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి తాము కృషి చేస్తున్నట్టు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఏలూరు కలెక్టరేట్లోని గౌతమి సమావేశ మందిరంలో బుధవారం జరిగిన ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, కలెక్టర్ కె. వెట్రి సెల్వి తో కలిసి ఎంపి పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, వసతులు, సమస్యలు, వైద్యులు, సిబ్బంది పోస్టుల ఖాళీలు తదితర అంశాలపై ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సమీక్షించారు. ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలు పరిశీలించాలని, ఖాళీగా ఉన్న వైద్యులు, సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలని త్వరలో ఆరోగ్య శాఖ మంత్రిని కలిసి విజ్ఞప్తి చేస్తానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఆస్పత్రి ఆధునికీకరణ అంశాన్ని ఎమ్మెల్యే రాధాకృష్ణతో కలిసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరుకు తన వంతు కృషి చేస్తానని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. సమావేశానికి వైద్యులు సమగ్ర సమాచారంతో రాకపోవడం పట్ల ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న వైద్యుల నడుమ సమన్వయం కొరవడిందని, ఇది మంచి పద్ధతి కాదు అని బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటె%శీ%డెంట్ డాక్టర్ సుధాకరరావు, ఆర్. ఎం. ఓ డాక్టర్ దుర్గా కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## తహసిల్దార్ కార్యాలయంనికి ఫ్యాన్లు కుర్చీలు అందజేసిన వంగ రాజేశ్వర్ రెడ్డి

**నంగునూర్, అక్టోబర్ 24( డైలీ ) :** సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో గురువారం రోజున తహసిల్దార్ సరిత గారికి ఫ్యాన్లు కుర్చీలకు 25 వేల రూపాయలు వంగ రాజేశ్వర్ రెడ్డి అందజేశారు తహసిల్దార్ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో వంగ రాజేశ్వర్ రెడ్డి సభ్యులు అనంతరం రఘుపతి బి ఆర్ ఎస్ వి మండల ప్రధాన కార్యదర్శి కాశ బోయిన సంపత్ యాదవ్, మధు, శ్రావణ్ గౌడ్, పవన్ రెడ్డి, సురేష్, శివ, సాయి చందు, పాల్గొన్నారు.



## సీనియర్ జర్నలిస్టు,కరీంనగర్ ఫిల్మ్ సొసైటీ ప్రెసిడెంట్ ,పొన్నాం రవిచంద్రని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు వీరబోయిన రజిత



**కరీంనగర్ అక్టోబర్24(డైలీ రిపోర్ట్):** సీనియర్ జర్నలిస్ట్,కరీంనగర్ ఫిల్మ్ సొసైటీ ప్రెసిడెంట్ ,బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నాం ప్రభాకర్ గౌడ్ సోదరుడు పొన్నాం రవి చంద్ర ని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు వీరబోయిన రజిత

# ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి అమలు చేయాలి




**తెలంగాణ,అక్టోబర్ 24(డైలీ రిపోర్ట్):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో రైతు పండించిన పంటకు క్వింటాలకు 500 బోనస్ ఇస్తానన్న హామీని అమలు చేయాలని అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పూణెం ప్రభాకర్ అన్నారు నేడు కొత్తగూడా ఎమ్మార్వో ప్రతినిధి బృందంగా ఒక వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు పండించిన పంటకు ప్రతి క్వింటాలకు 500 బోనస్ ఇస్తానన్న హామీని నిలబెట్టుకోవాలని ఇంకా 50 శాతం అమలు కానీ రెండు లక్షల రైతు పంట రుణమాఫీని వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. రైతు పండించిన పంటలను దళారీలు బ్రోకర్స్ ద్వారా కాకుండా ప్రభుత్వ రంగ సంస్థ చే కొనుగోలు చేయాలని దళారీల బారిన పడకుండా కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు రైతు భరోసా చిన్నా సన్నకారు రైతులకు ఇస్తూ వారిని ప్రోత్సహించే విధంగా కాకుండా నిరుత్సాహపరిచే విధంగా రాష్ట్ర ప్రభుత్వ విధాన ఉందని అన్నారు.





## విజ్ఞాన వినోద విహారయాత్ర కు వెళ్లిన వాల్మీకి గురుకులం విద్యార్థులు

**శంకర్పల్లి అక్టోబర్ 24:(డైలీ రిపోర్ట్):** శంకర్ పల్లి మండలం పొద్దుటూరు గ్రామంలో గల వాల్మీకి గురుకులంలో చదువుకునే విద్యార్థులను, మరియు చెన్నై పట్టణానికి చెందిన చిల్డ్రన్ ఫరెవర్ ట్రస్ట్ అనాధ విద్యార్థులను వాల్మీకి ఫౌండేషన్ పొద్దుటూరు వారి ఆధ్వర్యంలో యూనిటీ ఎక్స్ పేరుతో మూడు రోజుల విజ్ఞాన వినోద విహార యాత్రలో హైదరాబాద్ మహానగరంలోని ప్రసిద్ధ చారిత్రక కట్టడాలైన గోల్కొండ కోట,చార్మినార్, మక్కా మసీద్,సాలార్జంగ్ మ్యూజియం,జూపార్క్, తదితర పర్యాటక కేంద్రాలను సందర్శింపజేయడం జరిగింది.ఈ సందర్భంగా వాల్మీకి ఫౌండేషన్ ప్రెసిడెంట్ గణేష్ వాల్మీకి,సెక్రటరీ జనరల్ హరికిషన్ వాల్మీకి మాట్లాడుతూ...యూనిటీ ఎక్స్ పేరుతో వివిధ ప్రాంతాలలోనీ ఆశ్రమ పాఠశాలల్లో ఉంటున్న విద్యార్థులను ఏకం చేసి వారి ఆకాంక్షలలను,కలలను సాఫల్యం చేసే పనిలో భాగంగా విద్యార్థులకు చక్కటి వసతిని కల్పించి, మంచి విద్యను నేర్పిస్తూ ఆటపాటలలు,సంస్కృతి సాంప్రదాయాలతో పాటు వారు ఇతరులతో సమానంగా అన్ని అవకాశాలను, అనుభూతులను పొందాలనే ఉద్దేశంతో హైదరాబాద్ మహానగరంలోని ప్రసిద్ధ పర్యాటక కేంద్రాలను సందర్శించి విద్యార్థుల అభిప్రాయాలను, ఆలోచనలను,వారు పొందిన అనుభూతిని, ఆనందాన్ని ఒకరి ఒకరు పంచుకోడానికి యూనిటీ ఎక్స్ యాత్ర ఎంతగానో ఉపయోగ పడుతుందని భావించి యూనిటీ ఎక్స్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వాల్మీకి ఫౌండేషన్ విద్యార్థులు, సూపర్ వైజర్స్ చిన్న,నాయుడు,మరియు ఫరెవర్ ట్రస్ట్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంనికి ఫ్యాన్లు కుర్చీలు అందజేసిన వంగ రాజేశ్వర్ రెడ్డి



**నంగునూర్, అక్టోబర్ 24( డైలీ ) :** సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో గురువారం రోజున తహసిల్దార్ సరిత గారికి ఫ్యాన్లు కుర్చీలకు 25 వేల రూపాయలు వంగ రాజేశ్వర్ రెడ్డి అందజేశారు తహసిల్దార్ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో వంగ రాజేశ్వర్ రెడ్డి సభ్యులు అనంతరం రఘుపతి బి ఆర్ ఎస్ వి మండల ప్రధాన కార్యదర్శి కాశ బోయిన సంపత్ యాదవ్, మధు, శ్రావణ్ గౌడ్, పవన్ రెడ్డి, సురేష్, శివ, సాయి చందు, పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి థైక్వాండో పోటీలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి



**కూకట్ పల్లి :(డైలీ రిపోర్ట్ ) అక్టోబర్ 24** :రాష్ట్ర స్థాయి థైక్వాండో పోటీలకు జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థి గోపీచంద్ ఎంపిక అయ్యాడు.ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న ఆయన జిల్లాస్థాయి లో మొదటి స్థానం లో ఉన్న గోపిచంద్,బుధవారం జెబిఎల్ స్పోర్ట్స్ అకాడమీ నాగోల్ బండ్లగూడ లో జరిగిన పోటీలలో రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించాడు.కళాశాల ప్రిన్సిపల్ బి వెంకటయ్య అధ్యాపకులు ఫిజికల్ డైరెక్టర్ గోపిచంద్ ను అభినందించారు.

Printed And Published By Bakka Ravinder,on Behalf of Daily Report Publications And broadcasting News, Sangareddy Municipality, Ganesh Nagar HNo 3-11/ Sangareddy District Telangana state , Editor. B. shirisha print code TELTEL.2019/082422 , Cell 8501919707